క్లుప్తంగా

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

జూపూడి(ఇబ్రహీంపట్నం): నిమ్రా ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు (2018–24) మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన అనంతరం నైపుణ్యంతో కూడిన విద్య నేర్చుకోవాలన్నారు. దాని ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. ఫార్మా డి పూర్తిచేసిన విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్, కోలా రాజరాజేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ప్రతుల పంపిణీ

గానుగపాడు(తిరువూరురూరల్): ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు రూపొందించిన బాలల కోసం రాజ్యాంగ ప్రతులను గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు రాంప్రదీప్ దాతల సహకారంతో ఈ పుస్తకాలను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సాయిరాం పాల్గొన్నారు.

పీహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ

లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీలను తనిఖీ చేసి అక్కడ చేస్తున్న కాన్పులు, ఈ నెలలో కాన్పులు జరుగనున్న గర్భిణుల లిస్టును పరిశీలించారు. ఆస్పత్రిలో సిబ్బంది రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించి సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. కాన్పుల వార్డులో ప్రసవం జరిగిన బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సేవల్లో అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా పీహెచ్‌సీల వైద్యులు డాక్టర్ టి. సుమంత్, డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

తిరువూరు: లారీ ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా ముత్తగూడెంకు చెందిన యువకుడు నరసింహారావు ద్విచక్ర వాహనంపై గంపలగూడెంకు బయలుదేరాడు. తిరువూరు శివారు పీటీకొత్తూరు వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టింది. నరసింహారావు తీవ్రంగా గాయపడగా, లారీ డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నరసింహారావును ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

కార్నియాల సేకరణ


వేముల కస్తూరి (ఫైల్)

ఊటుకూరు(గంపలగూడెం): ఊటుకూరుకు చెందిన వేముల కస్తూరి (75) మంగళవారం మృతిచెందారు. ఆమె కుమారులు వేముల పూర్ణచంద్రరావు, ప్రకాష్ ఆమె నేత్రాలను దానం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణానికి చెందిన నేత్రనిధి నుంచి వైద్యులు వచ్చి మృతురాలి కార్నియాలు సేకరించారు.

ఏరు దాటాలంటే ఎన్ని కష్టాలో!

- కట్టెలేరుపై డైవర్షన్ రోడ్డు ధ్వంసం
- ఎనిమిది రోజుల తర్వాత బయటపడిన రోడ్డు
- కాలినడకన మాత్రమే ఏరు దాటే అవకాశం


తోటమూల-వినగడప మధ్య కట్టెలేరు వద్ద ధ్వంసమైన డైవర్షన్ రోడ్డు. కాలినడకన ఏరు దాటుతున్న ప్రజలు

కట్టెలేరు(గంపలగూడెం): మండలంలోని ప్రధాన నీటివనరైన కట్టెలేరుపై రాకపోకల కోసం తాత్కాలికంగా నిర్మించిన డైవర్షన్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. గత సోమవారం నుంచి ఆదివారం సాయంత్రం వరకు ఏటిలో వరద ఉధృతి కొనసాగింది. ప్రస్తుతం తగ్గుముఖం పట్టింది. దీంతో రాకపోకలు కొనసాగుతాయని అనుకున్న పలు గ్రామాల ప్రజలకు నిరాశ మిగిలింది.

అనేక చోట్ల గండ్లు..

కట్టెలేరుపై ధ్వంసం అయిన లో లెవల్ వంతెన పక్కన నిర్మించిన డైవర్షన్ రహదారిపైన ఏడు రోజులుగా ప్రవహించిన వరదతో అదికాస్త అనేక చోట్ల కొట్టుకుపోయి గండ్లు పడ్డాయి. పై లేయర్‌గా కంకర, స్టోన్‌డస్ట్ కలిపిన మిశ్రమంతో వేసిన రోడ్డు (జీఎస్‌పీ–గ్రాన్యులర్ సబ్ బేస్) కొట్టుకుపోయి పెద్దపెద్ద బండరాళ్లు బయట పడ్డాయి. దీంతో కాలినడకన మాత్రమే అతికష్టం మీద ఏరుదాటే అవకాశం ఉండటంతో పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు ఈనిర్ణయం తీసుకున్నారు.

ఆరు గ్రామాల ప్రజల ఇబ్బందులు..

ప్రస్తుతం ఏటి అవతల గ్రామాలైన కనుమూరు, అనుముల్లంక, వినగడప, కొత్తపల్లి, లంబాడీతండా, నారికింపాడు తదితర గ్రామాల ప్రజలు ఏరు దాటాలంటే వారి గ్రామం నుంచి బైక్‌లపై వచ్చి ఏటి అవతల నిలిపి ఏరుదాటుతున్నారు. ఏరుదాటాక తోటమూల చేరుకోవాలంటే కిలోమీటరు పైగా కాలినడకన వెళ్లాల్సి రావడం అతి కష్టంగా మారింది. గంపలగూడెం హైస్కూల్, ప్రభుత్వ, ప్రైవేటు కళాలలకు వచ్చే విద్యార్థుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వృద్ధులు, దివ్యాంగులు ఎవరి సాయం అయినా తీసుకుని ఏరుదాటుతున్నారు.

ఇది మూడో పర్యాయం..

ఈ ఏడాది వరదల కారణంగా మళ్లింపు రహదారి ధ్వంసం కావడం ఇది మూడో పర్యాయం. ఈ విడత వారంరోజులు రాకపోకలు నిలిచాయి. ప్రస్తుతం వరదనీరు డైవర్షన్ రహదారిపై స్వల్పంగా మాత్రమే ప్రవహిస్తోంది.

అధికారులు స్పందించాలి..

అధికారులు యుద్ధప్రాతిపదికన డైవర్షన్ రోడ్డులో ఏర్పడిన గండ్లను పూడ్చి, రాళ్లపైన జీఎస్‌పీ తోలకం జరిపితేనే వాహనాల రాకపోకలకు అవకాశం ఉంటుంది. కాగా డైవర్షన్ రహదారి కింద ఏటిలో వరదనీరు దిగువకు వెళ్లేందుకు గతంలో 12 వరసలు బొంగులు (తూరలు) వేశారు. అదనంగా మరో ఆరు వరసలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి కావాల్సిన బొంగుల్ని కూడా సిద్ధం చేశారు. డైవర్షన్ రహదారి కింద అదనపు బొంగులు వేసి, గండ్లు పూడ్చి, జీఎస్‌పీ తోలకం విషయమై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజల ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

బాలికలు ఉన్నత స్థానానికి చేరుకోవాలి

ఆర్డీఓ వై.భవానీ శంకరి


మాట్లాడుతున్న ఆర్డీఓ వై.భవానీ శంకరి

నూజివీడు: బాలికలు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకున్న తరువాతే పెళ్లి గురించి ఆలోచించాలని ఆర్డీఓ వై.భవానీ శంకరి అన్నారు. బేటీ బచావో బేటీ పడావో 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మంగళవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం, చేసుకోవడం నేరమన్నారు. 18 ఏళ్ల వయస్సు నిండకుండా వివాహం చేసుకోవద్దని, ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని చెప్పారు. బాల్య వివాహాలపై మీ దగ్గరలోని ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కనీసం మీ ఏరియా అంగన్‌వాడీ కార్యకర్త దృష్టికైనా తీసుకురావచ్చని చెప్పారు. బాలికల సంక్షేమం కోసం, వారి చదువుల కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని వివరించారు. ఐసీడీఎస్ నూజివీడు ప్రాజెక్టు సీడీపీఓ ఎస్‌వై నూరాని, ఎంఈఓ–2 జమలయ్య, హెచ్‌ఎం వీణారాణి, ఇన్‌చార్జి ఎంపీడీవో బేబీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.ధనలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామాలు ఆర్థిక ప్రగతి సాధించాలి

ఎమ్మెల్యే శ్రీనివాసరావు


సర్పంచుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

తిరువూరు: గ్రామ పంచాయతీలు ఆర్థిక ప్రగతి సాధించాలని తిరువూరు ఎమ్మెల్యే కె. శ్రీనివాసరావు అన్నారు. తిరువూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం సర్పంచుల శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్లను సద్వినియోగం చేసుకుంటూ పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని కూడా వృద్ధి చేసుకోవాలని సూచించారు. సర్పంచులకు తరచూ శిక్షణ ఇస్తూ వారికి పంచాయతీ పాలనపై అవగాహన పెంపొందించాలన్నారు. తిరువూరు ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఈఓపీఆర్‌డీ వెంకటరత్నం, రిసోర్స్‌పర్సన్స్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా తిరువూరు అభివృద్ధి..

తిరువూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని రాజకీయ పార్టీలూ కలిసి రావాలని ఎమ్మెల్యే శ్రీనివాసరావు కోరారు. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మారుమూల ఉన్న తిరువూరుకు గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పన, సాగునీరు, అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్మన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కమిషనర్ లోవరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

మైలవరం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి అన్నారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోటనీ, ఎస్‌ఎస్‌ఎస్, ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్స్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందజేయవచ్చన్నారు. బోటనీ అధ్యాపకులు డాక్టర్ రాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పి. రంగారావు, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ వి. ఫణికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- నూజివీడు: పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్ ప్లస్ ఆవరణలో మంగళవారం విద్యార్థులు మొక్కలు నాటారు. ముఖ్యఅతిథి ఆర్డీఓ ఆర్డీవో వై భవానీ శంకరి మాట్లాడుతూ కాలుష్యం పెరిగిపోవడం, చెట్లను విచ్చలవిడిగా నరికేయడం వలన వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయని చెప్పారు. పర్యావరణ దెబ్బతినడం వల్ల జీవరాశితో పాటు మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని వివరించారు. ఐసీడీఎస్ సీడీపీఓ ఎస్‌వై నూరానీ, ఎంఈఓ–2 జమలయ్య, హైస్కూల్ హెచ్‌ఎం వీణారాణి, సూపర్‌వైజర్ కె.ధనలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

జి.కొండూరు: డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్లు అన్నమ్మ, జోజికటాక్షం అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు పాఠశాలల్లో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కి ఎడిక్ట్ కావడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

- కొండపల్లి(ఇబ్రహీంపట్నం): డ్రగ్స్ రహిత సమాజం కోసం సమైక్యంగా కృషి చేయాలని ఐసీడీఎస్ క్లస్టర్ సూపర్‌వైజర్ జి.రమాదేవి అన్నారు. కొండపల్లి అడవి క్వారీ ఎంపీపీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. డ్రగ్స్‌ను అంతమొందిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశాలు పాల్గొన్నారు.

ఎంపీడీఓ అనూరాధ బాధ్యతల స్వీకారం

జి.కొండూరు: జి.కొండూరు ఎంపీడీఓగా పి. అనూరాధ మంగళవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఎన్నికల ముందు సాధారణ బదిలీల్లో భాగంగా గుంటూరు జిల్లాకు వెళ్లిన అనూరాధ తిరిగి జి.కొండూరు వచ్చారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ రామకృష్ణనాయక్

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఎంపీడీఓగా బీవీ రామకృష్ణ నాయక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇక్కడి నుంచి ప్రకాశం జిల్లాకు బదిలీపై వెళ్లిన ఆయన ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మరలా ఇక్కడకు బదిలీపై వచ్చారు.

16 నుంచి రెవెన్యూ సదస్సులు

తిరువూరు: తిరువూరు డివిజన్‌లో ఈ నెల 16 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని ఆర్డీఓ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. 16న మునుకుళ్ల, కొండపర్వ, కనుమూరు, వల్లంపట్లలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వివరించారు.

- ఇబ్రహీంపట్నం: మండల పరిధిలోని గ్రామాల్లో ఈనెల 16 నుంచి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తహసీల్దార్ వై. వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16న గుంటుపల్లి, 17న తుమ్మలపాలెం, 20న ఈలప్రోలు, 21న జూపూడి, 22న మూలపాడు, 23న త్రిలోచనాపురం, 24న కొటికలపూడి, 27న జమీమాచవరం, 28న దాములూరు, 29న చిలుకూరు, 30న కాచవరం, 31న కేతనకొండ, సెప్టెంబర్ 3న నవేపోతవరంలో సదస్సులు జరుగుతాయని వివరించారు.
- చాట్రాయి: ఈ నెల 16 నుంచి సెప్టెంబర్ 24 వరకు ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తహసీల్దార్ డి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సదస్సులు జరిగే గ్రామాలను వివరించారు. 16న చాట్రాయిలో సదస్సు ప్రారంభమవుతుందని చెప్పారు.

నేటి నుంచి పవిత్రోత్సవాలు

ఆగిరిపల్లి: స్థానిక శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వార్ల ఆలయ పవిత్రోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 17వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి సురేష్ బాబు తెలిపారు. బుధవారం అంకురార్పణ, 15న సర్వ దేవత ఆహ్వానం, పవిత్రముల ధాన్యాదివాసం, 16న నవ కుంభారాధన, శాంతి హోమం, 17న పవిత్రముల విసర్జన, పూర్ణాహుతి, స్వామివారికి శాంతి కల్యాణం జరుగుతాయని వివరించారు.

మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్య్రం


తిరువూరులో ర్యాలీ ప్రారంభిస్తున్న జడ్జి మోతీలాల్ నాయక్

తిరువూరు: బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగా స్వాతంత్య్రం లభించిందని తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్ నాయక్ అన్నారు. తిరువూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం హర్ ఘర్ కా తిరంగ్ కార్యక్రమం నిర్వహించారు. 77 అడుగుల మువ్వన్నెల జెండాతో ప్రదర్శన నిర్వహించారు. తిరువూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి వెంకటేశ్వరరావు, సభ్యులు కంచర్ల ముత్యప్రసాద్, నాగు బండి ప్రకాశరావు, కొమ్మినేని రాజేష్‌ఖన్నా, బొడ్డు ప్రకాశరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల తిరంగా ర్యాలీ

మైలవరం: భారతదేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన సమరయోధుల సేవలను యువత స్మరించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడతా లక్ష్మీనారాయణ అన్నారు. మైలవరం శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆహ్వానిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం మైలవరం ప్రధాన వీధుల్లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలొడ్డి పోరాడిన యోధులను స్మరించుకుని నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి జంజనం రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- కొండపల్లి(ఇబ్రహీంపట్నం): హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం కొండపల్లి మున్సిపాల్టీలో మంగళవారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మారాసు కృష్ణమోహన్ చిన్నారులకు జాతీయ జెండాలు అందజేశారు. నాయకులు పాల్గొన్నారు.

క్వారీ కార్మికులకు ప్రాణరక్షణ కల్పించాలి

దొనబండ(ఇబ్రహీంపట్నం): క్వారీ, క్రషర్ కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఎన్‌సీహెచ్ శ్రీనివాస్ దొనబండ, పరిటాల క్వారీల్లో పరిస్థితులు మంగళవారం పరిశీలించారు. క్వారీల్లో పనిచేస్తున్న కార్మికులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని క్వారీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక క్వారీలకు మైనింగ్ శాఖ అనుమతులు కూడా లేవన్నారు. స్థానికులతో పాటు ఒడిశా, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాల కార్మికులు బతుకుదెరువు కోసం వచ్చి పనిచేస్తున్నారని చెప్పారు. క్వారీ ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు అరకొర పరిహారంతో సరిపెట్టి యాజమాన్యం చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఎం.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గంపలగూడెం: విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో గంపలగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ జగదీష్ తెలిపారు. లింగాల, సొబ్బాల, గుళ్లపూడి గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని చెప్పారు.

ఎల్బీఆర్సీఈ విద్యార్థుల ప్రతిభ

మైలవరం: విద్యా మంత్రిత్వ శాఖ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన 2024 ప్రతిష్టాత్మక ఇండియా ర్యాంకింగ్‌లలో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంక్ బ్యాండ్ 201–300లో స్థానం లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు మంగళవారం తెలిపారు. ఈ ర్యాంక్ రావడం గర్వకారణమని కళాశాల కో ఫౌండర్, హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి, చైర్మన్ లకిరెడ్డి ప్రసాదరెడ్డి, జి. శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు తెలిపారు. జాతీయ ర్యాంక్ వచ్చేందుకు విశేషంగా కృషి చేసిన కోర్ కమిటీ సభ్యులు, విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు.

విద్యతోనే బంగారు భవిత

తోటమూల(గంపలగూడెం): విద్యతోనే బంగారు భవిష్యత్ సాధ్యమని తిరువూరు అడిషినల్ జూనియర్ జడ్జి సింధూర అన్నారు. మంగళవారం రాత్రి గంపలగూడెం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యాలయం సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

నేడు లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం

నూజివీడు: సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం బుధవారం విజయవాడలోని ఎంబీకే భవన్‌లో జరుగుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.హరినాథ్ మంగళవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు శంకర్ పాల్గొంటారన్నారు.

ట్యూషన్ సెంటర్లు ప్రారంభం

ఎ.కొండూరు: విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన పెరగాలని విశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పి. మస్తాన్‌రావు అన్నారు. చీమలపాడు, ఎ.కొండూరు, కంభంపాడు గ్రామాల్లో ఉచిత ట్యూషన్ సెంటర్లను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 100 ట్యూషన్ సెంటర్ల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

మైలవరం: రక్తదానం ప్రాణదానంతో సమానమని కాపో సొసైటీ అధ్యక్షుడు మొగిలి దయ అన్నారు. మైలవరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు ఏబీ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో మహిళ కుటుంబ సభ్యులు మొగిలి దయను సంప్రదించారు. స్పందించిన ఆయన కాపో సొసైటీ తరపున దాత హరికృష్ణను ఆస్పత్రికి తీసుకువచ్చి రక్తదానం చేయించారు.

నేడు విద్యార్థులకు పోటీలు

తిరువూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరువూరు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం, డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తామని కన్వీనర్ పాపారావు తెలిపారు. తిరువూరు పట్టణ పరిధిలోని పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని, 8,9,10 తరగతుల విద్యార్థులకు సుందరయ్య భవన్‌లో ఉదయం 10 గంటలకు చిత్రలేఖనం పోటీలు జరుగుతాయన్నారు. సాయంత్రం 5 గంటలకు దేశభక్తి, జానపద నృత్య పోటీలు జరుగుతాయని చెప్పారు. వివరాలకు సెల్: 94915 45653, 94924 87133 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఇబ్రహీంపట్నం: వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక పాత్రికేయులు విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నంలో ఓ కార్యక్రమానికి హాజరైన సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని జర్నలిస్టులు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలో వందశాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించి ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాలు, ఇళ్ల నిర్మాణం విషయం ఇప్పటికే సీఎం చంద్రబాబు దృష్టిలో ఉందని మంత్రి తెలిపారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

చాట్రాయి: పరిసరాల పరిశుభ్రతతో అంటు వ్యాధులు నిర్మూలించవచ్చని నూజివీడు డీఎల్‌పీఓ సుందరి అన్నారు. మంగళవారం చాట్రాయిలో పారిశుద్ధ్య పనులపై ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. పంచాయతీ సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది సమన్వయంతో బ్లీచింగ్, ట్యాంకుల క్లోరినేషన్ చేయించాలన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. చనుబండలో నాలుగు వాటర్ ప్లాంట్లను మూసివేసి నీటి పరీక్షలకు పంపించామన్నారు. ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ నాగేశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఆగిరిపల్లి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్‌ఐ సురేంద్ర కుమార్ తెలిపారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేసి ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఏఎస్‌ఐ తవేరియా నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగ బాలలను ఆదరించాలి

ముసునూరు: దివ్యాంగ బాలలను ఆదరించాలని హెచ్‌ఎం లోకరాజు అన్నారు. దివ్యాంగ బాలల తల్లిదండ్రులకు రమణక్కపేట మెయిన్ ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. దివ్యాంగ బాలల సౌకర్యాలు, వసతులు, తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. అనంతరం దివ్యాంగ బాలలకు ఫిజియో థెరపీ చేశారు.

ప్రకటన

నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Labbipet Branch, VIA వారి సంబంధీకుల్ హెంబి యాపస్తున్నదికి తెలియజేయునది ఏమనగా...

కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మం., కొండపల్లి ... గారి డి. 05-07-2021వ తేదీన ... దస్తావేజు నెం.3453/2021 (యస్.ఆర్.ఓ., ఇబ్రహీంపట్నం) ... Regd. Post with Ack Due ద్వారా తెలియజేయగలరు. ...

గ్రామ సర్వే నెం. 37/1 ... 37/1బి1, 37/1బి2 ... 242.0 ... 17 ...

T.V.N. VASUDEVA RAO, Advocate
Gudivadavari St., Vijayawada. ✆ 9849431432

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
ఆర్ఎసిపిసి-2, డోర్ నెం.59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా-520008.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద దిగువ వారికి

టు
శ్రీ పెండ్యాల రాజేంద్ర శివకుమార్, తండ్రి: పివి కృష్ణారావు
హెచ్.నెం.23-108, శాంతి నగర్, కొండపల్లి, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా.
మోర్టగేజ్ టర్మ్‌లోన్ అకౌంట్ నెం.62460667058
సార్/మేడమ్,

మీరు రాయనపాడు బ్రాంచి, విజయవాడ రూరల్, యన్‌టిఆర్ జిల్లా నుండి ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని తనఖా ఉంచి మోర్టగేజ్ టర్మ్ లోన్ ఫెసిలిటి సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు లోన్ ది.30-07-2024వ తేదీ నాటికి మొత్తము బకాయి రూ.6,05,705/- (అక్షరాల ఆరులక్షల ఐదువేల ఏడువందల ఐదు రూపాయిలు మాత్రమే) + ఒప్పందపరమైన వడ్డీ మరియు తదుపరి కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొత్తము బకాయిగా ఉన్నవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము

కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి, ... ప్లాట్ నెం.177, ఆర్‌యస్ నెం.114/1బి(114) పార్టు మరియు 41 పార్టులోని 320.72 చ.గజాల విస్తీర్ణములో నిర్మించిన ... శ్రీ పెండ్యాల రాజేంద్ర శివకుమార్, తండ్రి: పివి కృష్ణారావు గారికి చెందిన రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.963/1995, తేది:30-03-1995 ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ... పడమర: ప్లాట్ నెం.176 ... ఉత్తరం: రోడ్డు.

శ్రీ పెండ్యాల రాజేంద్ర శివకుమార్, తండ్రి: పివి కృష్ణారావు మీకు బ్యాంకు వారు మంజూరు చేసిన ఋణసౌకర్యం నిమిత్తం పైన ఉదహరించిన స్థిరాస్తిని తనఖా ఉంచినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ది.30-07-2024వ తేదీన డిమాండ్ నోటీసును బ్యాంకుచే మీకు జారీచేయడమైనది. ... ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది. ... ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్.పి.ఏగా (మొండిబకాయి) వర్గీకరించబడినది. ... 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. ... సెక్షన్ 13(4) క్రింద ... సెక్యూరిటీపై SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలు అమలు చేసేందుకు ... ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

తేది : 13-08-2024
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రకటన

... తిరువూరు, ... 12-08-2024 ... ఎన్‌టిఆర్ జిల్లా. సెల్: 9441791142.

